# పవన్ కల్యాణ్ నుంచి అది నేర్చుకోవాలనుకుంటున్నా

## : అల్లు శిరీష్


అల్లు శిరీష్ హీరోగా బడ్డీ చిత్రం వస్తోంది. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా ప్రెస్?మీట్ నిర్వహించింది మూవీ టీమ్. ఈ సందర్భంగా చిరంజీవి, పవన్ కల్యాణ్ నుంచి తాను ఏం నేర్చుకోవాలని అనుకుంటున్నానో ఓ ప్రశ్నకు సమాధానంగా శిరీష్ తెలిపారు.పవన్ కల్యాణ్ నుంచి అది నేర్చుకోవాలనుకుంటున్నా: అల్లు శిరీష్.. అధిక టికెట్ ధరలపై కూడా కామెంట్బడ్డీ సినిమా రిలీజ్‌కు రెడీ అయింది. అల్లు శిరీష్ హీరోగా నటించిన ఈ సినిమా ఆగస్టు 2వ తేదీన థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం ప్రమోషన్లను మూవీ టీమ్ జోరుగా చేస్తోంది. కొన్ని ప్రీమియర్ షోలు కూడా ప్రదర్శితం కాగా పాజిటివ్ టాక్ వచ్చింది. ఈ చిత్రానికి సామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. బడ్డీ సినిమా ప్రెస్?మీట్ నేడు (జూలై 31) జరిగింది. ఈ సందర్భంగా కొన్ని ప్రశ్నలకు అల్లు శిరీష్ సమాధానాలు చెప్పారు.చిరంజీవి, పవన్ నుంచి ఈ విషయాలు నేర్చుకుంటాతన మామయ్యలు అయిన మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నుంచి ఎలాంటి గుణాలు నేర్చుకోవాలని అనుకుంటున్నానో అల్లు శిరీష్ చెప్పారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎదురైన ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాలు చెప్పారు.పవన్ కల్యాణ్‌లోని మానసిక స్థైర్యాన్ని తాను అలవరుచుకోవాలని అనుకుంటున్నట్టు శిరీష్ చెప్పారు. "పవన్ కల్యాణ్ నుంచి నేను నేర్చుకోవాలనుకుంటున్నది మానసిక దృఢత్వం. మానసికంగా ఆయన ఉన్నంత స్ట్రాంగ్‌గా ఎవరూ ఉండరు.



చిరంజీవి నుంచి అన్‌లిమిటెడ్ పాజిటివిటీ నేర్చుకోవాలని ఉంటున్నా. కల్యాణ్ ఓ ఫంక్షన్‌లో చెప్పారు. మీరు ఎంత ద్వేషించినా చిరంజీవి మీకు ప్రేమే తిరిగిస్తారని అన్నారు. చిరంజీవిలోని పాజిటివిటీ, వినమ్రత నాకు ఎంతో ఇష్టం" అని అల్లు శిరీష్ అన్నారు.ఏపీ ఎన్నికల ముందు వైసీపీ అభ్యర్థి శిల్పా రవికి అల్లు అర్జున్ సపోర్ట్ చేయటంతో మెగా, అల్లు అభిమానుల మధ్య గ్యాప్ ఏర్పడినట్టు సోషల్ మీడియాలో అర్థమవుతోంది. ఈ తరుణంలో శిరీష్‌కు ఈ ప్రశ్న ఎదురైంది.మా అన్నే నా బడ్డీతన అన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జునే తనకు స్నేహితుడు, రూమ్‌మేట్, బడ్డీ అన్నీ అల్లు శిరీష్ చెప్పారు. "నా బెస్ట్ బడ్డీ అంటే మా అన్నే. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగాం. మేం ఎనిమిది తొమ్మిదేళ్లు ఒకే రూమ్‌లో ఉన్నాం. మేం రూమ్‌మేట్స్, బ్రదర్స్, బడ్డీస్. నేను మా నాన్నతో, బెస్ట్ ఫ్రెండ్‌తో, గర్ల్ ఫ్రెండ్‌తో షేర్ చేసుకోని విషయాలు కూడా మా అన్నతో షేర్ చేసుకోగలను" అని శిరీష్ చెప్పారు.అధిక టికెట్ ధరలపై..అన్ని ఇండస్ట్రీల్లోనూ సినిమాను ఎక్కువగా ప్రేమించే ప్రేక్షకులు తెలుగు వారేనని అల్లు శిరీష్ చెప్పారు. టికెట్ ధరలు పెంచడం వల్ల బంగారు గుడ్లు పెట్టే బాతును చంపినట్టుగా అవుతుందనేలా మాట్లాడారు. "దేశంలో హిందీ మాట్లాడే వారు 90 కోట్లు ఉన్నా.. థియేటర్లకు వచ్చేది 3, 4 కోట్ల మందే. తెలుగు మాట్లాడే వారు 10 కోట్లే ఉన్నా.. మూడు కోట్ల మంది థియేటర్లకు వచ్చి సినిమాలు చూస్తున్నాం. ఎందుకంటే ఇప్పటికి కూడా హిందీ సినిమాలతో పోలిస్తే మన సింగిల్ స్క్రీన్ థియేటర్ల టికెట్ ధరలు అందుబాటులో ఉంటాయి. టికెట్ ధరలను విపరీతంగా పెంచేస్తే బంగారు బాతును చంపినట్టుగా అవుతుందని అనుకుంటన్నా. అలా చేయకుండా టికెట్ ధరలు అందుబాటులో పెడితే.. యూత్, ఫ్యామిలీలు ఎక్కువగా థియేటర్లకు వస్తారని ఆశిస్తున్నా" అని అల్లు శిరీష్ అన్నారు. టికెట్ ధరలు అధికంగా ఉండడం తొలివారం థియేటర్లకు వచ్చేందుకు కొందరు వెనకాడుతున్నారని ఆయన అన్నారు.బడ్డీ సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో సింగిల్ స్క్రీన్‌లలో టికెట్ ధర రూ.99, మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర రూ.125గా ఉన్నాయి. తక్కువ ధరతో ఈ మూవీ వస్తోంది.టెడ్డీ బేర్‌తో కలిసి హీరో శిరీష్ అన్యాయాలను ఎదిరించి పోరాడడం చుట్టూ బడ్డీ సినిమా సాగుతుంది.



## మాజీ సీఎం మనవడితో బాలీవుడ్ నటి డేటింగ్



మాజీ ప్రపంచ సుందరి, బాలీవుడ్ నటి మానుషి చిల్లర్ ప్రస్తుతం ప్రేమలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే తాను ప్రేమించే అబ్బాయి ఎవరో కాదు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే మనవడు వీర్ పహారియా అని సమాచారం. జూలై 12న అనంత్ అంబానీ రాధిక మర్చెంట్‌ల వెడ్డింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ పెళ్లికి సంబంధించిన ఈవెంట్‌లో వీళ్లిద్దరూ కలిసి ఉండడం.. కలిసి డ్యాన్స్ చేయడం చూస్తుంటే ఇద్దరు ప్రేమలో ఉన్నారని బాలీవుడ్ మీడియా కోడై కూస్తుంది. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఓర్రీ కూడా ఒక వ్లాగ్ చేయగా.. ఈ వీడియోలో మానుషి చిల్లర్ వీర్ పహారియా కలిసి ఉండడం వీర్ భుజంపై తల పెట్టుకొని మానుషి చిల్లర్ సేదతీరుతూ కనిపించడం చూస్తే ఈ వార్తలు నిజం అని తెలుస్తుంది. మరోవైపు ఇదే వ్లాగ్‌లో జాన్వీ కపూర్ ఆమె బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహారియా కలిసి తిరగడంూడవచ్చు.హరియాణాకు చెందిన మానుషి చిల్లర్ 2017లో ప్రపంచ సుందరిగా విజయం సాధించింది. అయితే విశ్వసుందరి అయిన సినిమా అవకాశాలు వరుసగా ఏం రాలేదు. బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటించిన సామ్రాట్ పృథ్వీరాజ్ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది .

## చిరంజీవి, బాలయ్య ఫ్యాన్స్ మధ్య సోషల్ మీడియా వార్..

### ఆ అభిమానితో చిరు అలా చేయడంపై..



చిరంజీవి సెల్ఫీ కోసం వచ్చిన ఓ అభిమానిని తోసేస్తున్న వీడియో వైరల్ అవడంతో ఇప్పుడు సోషల్ మీడియాలో మెగా ఫ్యాన్స్, బాలయ్య ఫ్యాన్స్ మధ్య వార్ నడుస్తోంది. చిరంజీవి ఎయిర్‌పోర్టులో ఓ అభిమానిని తోసేస్తున్న ఓ చిన్న వీడియో ఇప్పుడు ఇద్దరు హీరోల అభిమానుల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. చిరంజీవి మంచోడు కాబట్టి అలా నెట్టి వదిలేసాడని అతని అభిమానులు దీనిని సమర్థిస్తుంటే.. అదే బాలయ్య చేసి ఉంటే ఎంతలా ఏడ్చేవారో అని అతని అభిమానులు అంటుండటం గమనార్హం.

చిరంజీవిపై విమర్శలుఆ మధ్య ముంబై ఎయిర్ పోర్టులో నాగార్జునతో సెల్ఫీ కోసం ప్రయత్నించిన అభిమానిని అతని బాడీగార్డ్ ఈడ్చి పారేసిన వీడియో ఎంతటి దుమారం రేపిందో తెలుసు కదా. అది చూసి నాగ్‌పై అన్ని వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో అతడు క్షమాపణ చెప్పడమే కాదు.. అదే అభిమానితో ఫొటోలు కూడా దిగాడు. ఇప్పుడు చిరంజీవి కూడా అలాంటి విమర్శలే ఎదుర్కొంటున్నాడు.కొంతకాలంగా లండన్, పారిస్ టూర్లలో బిజీగా ఉన్న చిరంజీవి.. ఎయిర్‌పోర్టులో అడుగుపెట్టగానే అక్కడున్న కొందరు సిబ్బంది సెల్ఫీల కోసం ప్రయత్నించారు. అందులో ఇండిగో ఎయిర్ లైన్స్ కు చెందిన వ్యక్తి కూడా ఉన్నాడు. చిరుతో సెల్ఫీ కోసం అతడు పదే పదే ప్రయత్నించడంతో అతడు విసుగ్గా ఆ అభిమాని వెనుక చేయి వేసి నెట్టేశాడు. ఈ వీడియో వైరల్ కావడంతో చిరంజీవిపై విమర్శలు వెల్లువెత్తాయి.అయితే ఈ వీడియోపై విమర్శలు గుప్పిస్తున్న వారికి కౌంటర్ వేస్తూ చిరంజీవికి అతని అభిమానులు కొందరు మద్దతుగా నిలుస్తున్నారు. హరీష్ మేనన్ అనే వ్యక్తి ఈ వీడియోను పోస్ట్ చేస్తూ ఓ ట్వీట్ చేశాడు. "ముందు నడుస్తున్న ఫిమేల్ ఎయిర్‌లైన్స్ స్టాఫ్ ఫోటో అడిగిన వ్యక్తిని అడ్డు తప్పుకోమని సైగ చేసింది. లాంగ్ ఫ్లైట్ జర్నీ చేసి, కుటుంబంతో వెళ్తున్న వ్యక్తికి రెండు సార్లు అడ్డంగా నిలబడి విసిగించటం అసలు కరక్టేనా సివిక్ సెన్స్ అనేది ఒకటి ఏడ్చి చచ్చింది కదా. చిరంజీవిగారు మంచోడు కాబట్టి సింపుల్ డ్యాన్స్ మూమెంట్‌లా జస్ట్ అలా నెట్టి వదిలేశాడు అని ఆ వ్యక్తి రాశాడు.ఈ ట్వీటే చిరంజీవి, బాలకృష్ణ అభిమానుల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. దీనిపై కామెంట్ చేసిన కొందరు అదే బాలయ్య అయితే ఏడ్చి చచ్చేవారు కదా అని, మనవాడు చేస్తే సంసారం.. ఎదుటివాడు చేస్తే వ్యభిచారం అని కామెంట్స్ చేయడం గమనార్హం.

# ఆగస్టులో ఓటీటీల్లోకి రానున్న ముఖ్యమైన 5 తెలుగు సినిమాలు ఇవే.. ఓ మూవీ నేరుగా స్ట్రీమింగ్

ఆగస్టులోనూ కొన్ని సినిమాలు ఓటీటీలోకి రానున్నాయి. ఇందులో ఓ చిత్రం నేరుగా ఓటీటీలోకే అడుగుపెడుతోంది. ఆగస్టులో ఓటీటీల్లోకి రానున్న ముఖ్యమైన 5 సినిమాలు ఏవో ఇక్కడ తెలుసుకోండి.ఈ ఆగస్టు నెలలోనూ బోలెడు సినిమాలు, వెబ్ సిరీస్?లు ఓటీటీల్లోకి వరుస కడుతున్నాయి. ఓటీటీ ప్రేక్షకుల కోసం వచ్చేస్తున్నాయి. అందులో తెలుగులో కొన్ని ముఖ్యమైన చిత్రాలు ఆగస్టులో స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనున్నాయి. వీరాంజనేయులు విహారయాత్ర చిత్రం నేరుగా స్ట్రీమింగ్?కు వచ్చేయనుంది. నభా నటేశ్ డార్లింగ్ కూడా ఇదే నెలలో ఓటీటీలోకి రానుంది. ఇలా.. ఆగస్టులో తెలుగు ఓటీటీల్లోకి రానున్న టాప్-5 సినిమాలు ఏవో ఇక్కడ చూడండి.

వీరాంజనేయులు విహారయాత్రవీరాంజనేయులు విహారయాత్ర సినిమా ఇటీవల టీజర్, ప్రమోషన్లతో మంచి బజ్ తెచ్చుకుంది. సీనియర్ యాక్టర్ నరేశ్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రం థియేటర్లలో రిలీజ్ కాకుండా నేరుగా ఓటీటీలో వస్తోంది. ఈటీవీ విన్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఆగస్టు




14వ తేదీన ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుంది. ఫ్యామిలీ రోడ్ ట్రిప్ కామెడీ డ్రామాగా వీరాం జనేయులు విహారయాత్ర చిత్రాన్ని తెరకెక్కించారు దర్శకుడు వినోద్ గాలి. ఈ మూవీలో అస్థికలకు కామెడీ బ్రహ్మ బ్రహ్మానం దం డబ్బింగ్ చెప్పడం మరో హైలైట్. ఇప్పటికే వచ్చిన టీజర్ ఆకట్టుకోవడంతో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. వీరాం జనేయులు విహారయాత్ర మూవీని ఆగస్టు 14 నుంచి ఈటీవీ విన్‌లో చూసేయవచ్చు.భారతీయుడు 2స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో లోకనాయకుడు కమల్ హాసన్ ప్రధాన పాత్ర పోషించిన ఇండియన్ 2 (భారతీయుడు 2) చిత్రం ఆగస్టులోనే ఓటీటీలో రానుందని తెలుస్తోంది. నెట్?ఫ్లిక్స్ ఓటీటీ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను భారీ ధరకు కొనుగోలు చేసింది. జూలై 12వ తేదీన థియేటర్లలో రిలీజైన ఈ సీక్వెల్ మూవీ డిజాస్టర్ అయింది. ఆగస్టు తొలి వారంలోనే నెట్?ఫ్లిక్స్ ఓటీటీలోకి భారతీయుడు 2 వస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఆలస్యమైతే మూడో వారంలో స్ట్రీమింగ్‌కు రావొచ్చు. భారతీయుడు 2 చిత్రంలో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియాంక భవానీ శంకర్, ఎస్‌జే సూర్య, బాబీ సింహా కీలకపాత్రలు పోషించారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. డార్లింగ్‌ప్రియదర్శి, నభా నటేష్ హీరోహీరోయిన్లుగా నటించిన డార్లింగ్ చిత్రం చాలా అంచనాలతో వచ్చింది. జూలై 19న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అయింది.

## మామా రెడీ అయిపోండి.. రామ్ డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్ వచ్చేది అప్పుడే..




టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ పూరీజగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలవుతుంది.. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టింది రామ్ టీం. ఇప్పటికే రామ్‌తోపాటు కీ రోల్ చేస్తున్న సంజయ్ దత్ డబ్బింగ్ పూర్తి చేసినట్టు తెలియజేశారు మేకర్స్.తాజాగా ఎక్జయిటింగ్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్‌ను ఆగస్టు 4న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. మామా.. శంకర్ గాడి మెంటల్ మాస్ కీ రెడీ అయిపోండి.. అంటూ రిలీజ్ చేసిన ట్రైలర్ అప్‌డేట్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు రెడీనా..? మామా మాస్క్ ఉంటే నీకు దొంగోడు మాత్రమే కనబడతడు.. మాస్క్ లేకుంటే నీకు మిండెడు కనపడ్తడు.. అంటూ డబ్బింగ్ స్టూడియోలో ఉన్న రామ్ డబుల్ ఇస్మార్ట్ స్టైల్‌లో చెబుతున్న డైలాగ్స్ మాస్ సినిమాలను ఇష్టపడే అభిమానులకు పక్కా వినోదాన్ని అందించబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాయి.డబుల్ ఇస్మార్ట్ మాస్ మ్యూజిక్ జాతరలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మార్ ముంతా చోడ్ చింతా సాంగ్ సాంగ్స్‌కు నెట్టింట మంచి స్పందన వస్తోంది.


## రాజకీయాల నుంచి చాలా దూరంగా వచ్చాను : అలీ



టాలీవుడ్‌లో కమెడియన్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకున్న వారిలో నటుడు అలీ ఒకరు. బాల నటుడిగా తన కెరీర్ ప్రారంభించి తర్వాత ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలలో తన కామెడీ ద్వారా ప్రేక్షకులను నవ్వించి మెప్పించారు. అయితే ఈ నటుడు గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి వైసీపీలో చేరి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక రాజకీయాల్లో ఉన్నప్పుడే తన ప్రాణ స్నేహితుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీదా కూడా విమర్శలు గుప్పించాడు.అలీ వైసీపీలో చేరినందుకు ఒకసారి పవన్ కళ్యాణ్ అలీ గురించి ఘాటుగా విమర్శలు గుప్పించగా.. అలీ అంతకు మించి స్వయంకృషితో నేను పైకొచ్చాను తప్ప నీలా చిరంజీవి వేసిన బాటలో రాలేదంటూ కౌంటరిచ్చారు. దీంతో ఇద్దరి మధ్య దూరం పెరిగిపోతూ వచ్చింది. అయితే ఏపీ ఎలక్షన్స్‌లో వైసీపీ ఓడిపోయిన అనంతరం అలీ రాజకీయలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు.

# ధనుష్ 50వ సినిమా.. రూ.50 కోట్లు దాటేసింది.. బాక్సాఫీస్ దగ్గర దూసుకెళ్తున్న రాయన్

ధనుష్ 50వ సినిమా రాయన్ బాక్సాఫీస్ దగ్గర రూ.50 కోట్ల మార్క్ దాటింది. ఐదు రోజుల్లోనే ఇండియాలో ఈ మార్క్ దాటడం చూస్తుంటే ఈ సినిమా హిట్ అనే చెప్పాలి. తమిళ స్టార్ హీరో ధనుష్ నటించిన మూవీ రాయన్. తమిళంతోపాటు తెలుగులోనూ రిలీజై మంచి విజయం సాధించిన ఈ సినిమా ఐదు రోజుల్లో ఇండియాలోనే రూ.50 కోట్ల కలెక్షన్ల మార్క్ దాటింది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా ప్రశంసలు కురిపించిన రాయన్ మూవీ బాక్సాఫీస్ దగ్గర దూసుకెళ్తోంది.రాయన్ బాక్సాఫీస్ కలెక్షన్‌రాయన్ మూవీలో ధనుష్ నటించి, దర్శకత్వం కూడా వహించాడు. ఈ సినిమా ఐదో రోజు ఇండియాలో రూ.4.5 కోట్ల నెట్ కలెక్షన్లను రాబట్టడం విశేషం. దీంతో మొత్తంగా ఐదు రోజుల్లో రాయన్ మూవీ కలెక్షన్లు రూ.52.95 కోట్లకు చేరాయి. మంగళవారం (జులై 31) ఈ సినిమా తమిళంలో ఆక్యుపెన్సీ 22.48 శాతంగా ఉంది. ఫస్ట్ వీకెండ్ తర్వాత సోమ, మంగళవారాల్లోనూ కలెక్షన్ల విషయంలో రాయన్



ఫర్వాలేదనిపించింది.గత శుక్రవారం (జులై 26) రిలీజైన ఈ సినిమా తొలి రోజు ఇండియాలో రూ.13.65 కోట్ల నెట్ కలెక్షన్లతో మొదలుపెట్టింది. తర్వాత రెండో రోజు రూ.13.75 కోట్లు, మూడో రోజు రూ.15.25 కోట్లు వసూలు చేసింది. నాలుగో రోజైన సోమవారం కలెక్షన్లు భారీగా తగ్గినా.. రూ.5.8 కోట్లతో ఓ మోస్తరు వసూళ్లు రాబట్టింది. ఇక మంగళవారం ఈ వసూళ్లు మరింత తగ్గి రూ.4.5 కోట్లకు చేరాయి.రాయన్‌పై మహేష్ బాబు ప్రశంసలుధనుష్ నటించిన ఈ రాయన్ మూవీ చూసి తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసల వర్షం కురిపించాడు. ఇది కచ్చితంగా చూడాల్సిన సినిమా అని అతడు ట్వీట్ చేయడం విశేషం."రాయన్.. ధనుష్ మెరిశాడు.. అద్భుతంగా డైరెక్ట్ చేయడంతోపాటు నటించాడు. ఎస్‌జే సూర్య, ప్రకాశ్ రాజ్, సందీప్ కిషన్, మొత్తం నటీనటులందరూ చాలా బాగా నటించారు. మ్యాస్ట్రో ఏఆర్ రెహమాన్ ఎలక్ట్రిఫయింగ్ స్కోర్ అందించాడు. కచ్చితంగా చూడాల్సిన సినిమా. మొత్తం టీమ్ కు శుభాకాంక్షలు" అని మహేష్ బాబు ట్వీట్ చేశాడు.దీనిపై ధనుష్ కూడా స్పంది ంచాడు. "థ్యాంక్యూ మహేష్ బాబు గారు. దీనికి ఎంతో పెద్ద మనసు కావాలి. మా టీమ్ చాలా థ్రిల్ గా ఫీలైంది" అని అతను అనడం విశేషం.రాయన్ ఎలా ఉందంటేఅన్నతమ్ముళ్ల సెంటి మెంట్ ఫార్ములా ఒకప్పుడు బాక్సాఫీస్ వద్ద ఊపు ఊపేసింది. తమ్ముళ్ల బాగుకోసం అన్న ఎన్నో పోరాటాలు,అందుకున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com